## క్లుప్తంగా

### 'మన ఊరు- మన బడి' అభివృద్ధి పనుల పరిశీలన

**నడిగూడెం :** మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల, సిరిపురం ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం మండల విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను కోరారు. ఆయన వెంట సిరిపురం సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ, ప్రధానోపాధ్యాయులు కనకమ్మ, సుజాత, సీఆర్పీ నందిగామ రామారావు తదితరులు ఉన్నారు.

### వేస్ట్ డీకంపోజర్‌పై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

**గరిడేపల్లి :** మండలంలోని మర్రికుంట గ్రామంలో కేవీకే ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న సికింద్రాబాద్ లయోలా కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు శనివారం రైతులకు వేస్ట్ డీకంపోజర్‌పై అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యర్థాలు మొక్కల సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త మాధురి, విద్యార్థులు సోఫియా, రచనారెడ్డి, కావ్యారెడ్డి, నిషాత్ ఫాతిమా, మణిచందన, నవ్య, రైతులు మేకల రాంబాబు, కీత శ్రీనివాస్, నర్సిహ్మమూర్తి, శ్రీనివాస్, ఉపేందర్, శ్రీనివాస్, తదితరులున్నారు.

### ఎస్ఆర్ఎం విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన



ఐసీఐసీఐ బ్యాంక్‌ను సందర్శిస్తున్న ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు

**కోదాడఅర్బన్ :** క్షేత్రస్థాయి పర్యటనతో విద్యార్థులకు పాఠ్యాంశాలపై మరింత అవగాహన కలుగుతుందని ఎస్ఆర్ఎం పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి అన్నారు. శనివారం కోదాడ ఎస్ఆర్ఎం విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కోదాడ పట్టణంలోని ఐసీఐసీఐ బ్యాంక్‌ను సందర్శించారు. లాకర్ల గది, క్యాష్ కౌంటర్, నగదు లావాదేవీలు తదితర అంశాలపై బ్యాంక్ మేనేజర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అలరించిన ముగ్గుల పోటీలు



చర్చి ఆవరణలో ముగ్గులు వేస్తున్న మహిళలు

**మఠంపల్లి :** నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని శుభవార్త చర్చి ఆవరణలో శనివారం శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అలరించాయి. ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు దాతల సహకారంతో నగదు బహుమతులను అందజేశారు. ఫాదర్ మార్టిన్ పసల, యూత్ అధ్యక్షుడు జయభారత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు



హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎం.గోపిరెడ్డి, కె.వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ వై.గురవయ్య, నాయకులు ఎస్.ప్రదీప్‌గౌడ్, డి.నవీన్‌రెడ్డి, బి.నరేష్, సతీష్ నాయుడు, జె.కృష్ణ, ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో..**

**మునగాల :** మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శనివారం కోదాడకు చెందిన ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ పిడుగు చంద్రవాస్‌యాదవ్ మాట్లాడారు. ఆదరణ కోల్పోయిన వృద్ధుల మనోభావాలు విద్యార్థులు తెలుసుకోవాలని వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

**గరిడేపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో..**

**గరిడేపల్లి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సువర్ణ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

**చిలుకూరు గ్రామ పంచాయతీలో..**

**చిలుకూరు :** చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొడారు బాబు పాలకవర్గ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శోభన్‌బాబు, ధర్మయ్యగౌడ్, పాలవవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల మండలంలో..**

**నేరేడుచర్ల :** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులు ముగ్గులు వేసి ఆటా- పాటా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లా కనెక్షన్‌ల ఆన్‌లైన్‌పై విచారణ జరిపించాలి



మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో నల్లా కనెక్షన్‌లు ఆన్‌లైన్ చేయడంపై విచారణ జరిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు డి.శ్రీనివాస్, బి.గోవిందరావుల కోరారు. ఈమేరకు శనివారం మున్సిపల్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని వార్డులలో కుళాయిల నుంచి నీళ్లు రాక ప్రజలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. నీళ్లు రాని ఇంటి వారిని కూడా నీటి పన్ను కట్టమని మున్సిపల్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. నీళ్లు రాకపోయినా ఆయా కనెక్షన్‌లను ఆన్‌లైన్ చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సీహెచ్ అజయ్‌కుమార్, జి.దీప, ఎస్.శ్రీనివాస్, కె.బ్రహ్మచారి, బి.నాగేశ్వరరావు, బి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి ఇళ్లు ఇవ్వాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

**మఠంపల్లి :** దరఖాస్తు చేసుకున్న పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాండునాయక్ ప్రభుత్వాన్ని కోరారు. సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఈమేరకు శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటికి నాలుగు వందల మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలునాయక్, ప్రజా సంఘాల నాయకులు రస్మియా, కోటయ్య, సైదులు, నరసింహ, రవి, అలీబాబా, రాము పాల్గొన్నారు.

## బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి



నేరేడుచర్లలో రాస్తారోకో నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు, తదితరులు

**హుజూర్‌నగర్ :** హిందువుల మనోభావాలు దెబ్బతీసిన బైరి నరేష్‌పై వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేయాలని హిందూ సంఘాల నాయకులు కోరారు. శనివారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి ఎస్ఐ వెంకటరెడ్డికి ఫిర్యాదు చేశారు. హిందూ సంఘాల నాయకులు సురేందర్ గురుస్వామి, గొట్టె రాము, గొట్టె కిరణ్, కోడి ఉపేందర్, రాంబాబు, నరేందర్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో నరేష్ దిష్టిబొమ్మ దహనం**

**గరిడేపల్లి :** అయ్యప్పస్వామి, హిందూ దేవతలపై అసభ్యపదజాలంతో దూషించిన నాస్తిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్ దిష్టిబొమ్మను హిందూ యువకులు శనివారం మండల కేంద్రంలో దహనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నరేష్‌పై ఫిర్యాదు చేశారు. అనంతు కరుణాకర్ గౌడ్, చామకూరి అంజి, ఉదయ్, నవీన్, తరుణ్, అంజిబాబు, మహేష్, సందీప్ అయ్యప్పస్వాములు తదితరులున్నారు.

**నేరేడుచర్లలో రోడ్డెక్కిన అయ్యప్ప మాలధారులు**

**నేరేడుచర్ల :** అయ్యప్పస్వామితో పాటు హిందుదేవతలపై అనుచిత వాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై, ఫేస్‌బుక్‌లో అనుచిత పోస్టులు పెట్టిన అతని అనుచరుడు నేరేడుచర్లకు చెందిన చిత్రం విశ్వనాథంపై పీడీ యాక్టు నమోదు చేయాలని శనివారం నేరేడుచర్ల అయ్యప్ప మాలధారుల, హిందు యువకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నవీన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఐలా శ్రీనివాస్‌గౌడ్, పాల్వాయి రమేష్, వెంకటరమణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, పురుషోత్తంరెడ్డి, విజయ్‌కుమార్, సతీష్, సురేష్, భాస్కర్, లక్ష్మణ్, రామకృష్ణ, గురువయ్య తదితరులున్నారు.

**గడ్డిపల్లిలో అయ్యప్పస్వాముల నిరసన**

**గరిడేపల్లి :** కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన సభలో అయ్యప్పస్వామిపై అనుచిత వాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీ యాక్టు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం గడ్డిపల్లిలో అయ్యప్పస్వాములు నిరసన వ్యక్తం చేశారు.

**కఠినంగా శిక్షించాలి**

**మోతె :** అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్‌ను కఠినంగా శిక్షించాలని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగభూషణంకు ఫిర్యాదు చేశారు.

## రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్ :** పట్టణం, నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు కొందరు కావాలని అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యే సైదిరెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొందరు కావాలనే కోర్టులో కేసులు వేసి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని అన్నారు. పదవులు శాశ్వతం కాదని, పదవులు కావాలంటే ఇద్దరం రాజీనామా చేసి పోటీచేసి ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని, కానీ అభివృద్ధిని అడ్డుకోవద్దని ఎంపీ ఉత్తమ్‌ను ఉద్దేశించి ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా నెలకొన్న సమస్యలను మూడు ఏళ్లలో పరిష్కరించానని తెలిపారు. ఇరవై ఐదేళ్లలో ఉత్తమ్ చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ కె.వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్.వెంకటేశ్వర్లు, నాయకులు కేఎల్ఎన్‌రావు, వై.విజయ్, ఉపేందర్ పాల్గొన్నారు.

**కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి పునాది**

**నేరేడుచర్ల :** కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి పునాది అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని మేడారం నుంచి అన్నారం వరకు రూ.10 లక్షల జనరల్ ఫండ్‌తో నిర్మిస్తున్న ఫార్మేషన్ రోడ్డుకు, మేడారం ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు- మన బడిలో భాగంలో రూ.23 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి ఆయన శనివరం శంకుస్థాపన చేశారు. మేడారంలో ఇటీవల బీఆర్ఎస్ కార్యకర్త రేఖ నరేష్ ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన భార్య లలితకు మంజూరైన రూ. 2 లక్షల పార్టీ బీమా చెక్కును ఆయన అందజేసి మాట్లాడారు. అనంతరం మేడారం, పత్తేపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, ఎంపీటీసీ రాజేష్, సర్పంచ్‌లు స్వాతి, నాగరాజు తదితరులున్నారు.

**6న హుజూర్‌నగర్‌కు మంత్రి రాక**

రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ జనవరి 6న హుజూర్‌నగర్‌కు వస్తున్నట్లు ఎమ్మెల్యే సైదిరెడ్డి తెలిపారు. పట్టణ శివారులోని మోడల్ కాలనీలో రూ.30 కోట్లతో డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులు, బైపాస్ రోడ్డు పనులకు, కీతవారిగూడెం- మునగాల లింకు రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ, సబ్ ట్రెజరీ, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం మున్సిపాలిటీలో సమీక్షా సమావేశంలో పాల్గొంటారని, సాయంత్రం పట్టణంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తారని ఎమ్మెల్యే వివరించారు.

## వైఎస్సార్‌టీపీ పట్టణ అధ్యక్షురాలికి సన్మానం



యశోదను సన్మానిస్తున్న నాయకులు

**హుజూర్‌నగర్ :** వైఎస్సార్ టీపీ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షురాలిగా నూతనంగా నియామకమైన మర్రి యశోదను శనివారం ఆ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ నాయకులు ఎం.ఠాగూర్, జిల్లా కార్యదర్శి కె.రమేష్, మండల అధ్యక్షుడు ఎం.రవీందర్‌రెడ్డి, నాయకులు ఝాన్సీ, సునీత, సత్యవతి, రాజ్యం, సాజాబేగం పాల్గొన్నారు.

## అధికారుల వికృత చేష్టలను ఖండిస్తున్నాం



గుండెబోయినగూడెంలో బాధిత రైతు పొలాన్ని పరిశీలిస్తున్న బీఎస్పీ నాయకులు

**పాలకవీడు :** అటవీ భూముల పేరుతో దళిత రైతు పొలాన్ని ధ్వంసం చేసిన అటవీ అధికారుల వికృత చేష్టలను ఖండిస్తున్నామని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని గుండెబోయినగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో ఏళ్లుగా గ్రామానికి చెందిన దేవదాసు సాగు చేస్తున్న ప్రభుత్వ భూమిని అటవీ భూములంటూ రాత్రికి రాత్రే యంత్రాలతో పంట పొలాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. శనివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బాధిత రైతు పొలాన్ని పరిశీలించి మాట్లాడారు. పోడు భూములకు హక్కు పట్టాలిస్తామని సీఎం కేసీఆర్ చెబుతున్నా, అటవీ అధికారులు పేద రైతులపై అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదన్నారు. దళిత రైతుకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుబ్బుగౌడ్, ఉపేందర్, నరసింహారావు, రామస్వామి, మట్టపల్లి, నాగార్జున, కల్యాణ్‌వర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కోదాడలో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం

**మోతె :** నూతన సంవత్సరం సందర్భంగా కోదాడ పట్టణంలో ఆదివారం జరిగే కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి



కమ్యూనిటీ పోలీస్ వ్యవస్థపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రామాంజనేయులు

**కోదాడఅర్బన్ :** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని పట్టణ ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. శనివారం కోదాడలోని త్రివేణి కళాశాలలో కమ్యూనిటీ పోలీస్ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణ ఏఎస్ఐ కేపీచారి, హుస్సేన్‌గౌడ్, కోటి, విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శివకుమార్, అధ్యాపకులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



పాలకవీడు పోలీస్ స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**మఠంపల్లి :** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెల్లబాటి శ్రీనివాస్ అన్నారు. కానిస్టేబుల్, ఎస్ఐ నియామకాల్లో జరిగిన అవకతవకలపై నిరసనగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇచ్చిన పిలుపుతో ప్రగతిభవన్ ముట్టడికి బయలుదేరిన యువజన కాంగ్రెస్ నాయకులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పున్నయ్య, మహేష్, శివ తదితరులు ఉన్నారు.

**మునగాల :** ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించిన రాత పరీక్షలో భాగంగా ప్రశ్నపత్రంలో వచ్చిన తప్పు ప్రశ్నలకు మార్కులు కలపాలనే డిమాండ్‌తో యూత్‌కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడికి బయలుదేరిన ఆ పార్టీ నాయకులను శనివారం మునగాల ఎస్ఐ పి.లోకేష్ ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. వీరిలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు సొంపంగు గోపి, నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

**అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు**

**పాలకవీడు :** ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వారిని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఉపేందర్ అన్నారు. ఎస్సై, కానిస్టేబుల్ నియామకాల్లో జరుగుతున్న అవకతవకలపై రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు శనివారం ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న ఆ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో బట్టు కమలాకర్‌రెడ్డి, మేకల మట్టపల్లి, కొండ సతీష్, రాజశేఖర్‌రెడ్డి, గంగయ్య, సంతోష్, జార్జి తదితరులు ఉన్నారు.

**నడిగూడెం :** కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో జరుగుతున్న అవకతవకలపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతి భవన్ ముట్టడికి తరలివెళ్లేందుకు సిద్ధమైన యూత్ కాంగ్రెస్ నాయకులను శనివారం నడిగూడెం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో నాయులు వేపూరి సుధీర్, గుండు మహీందర్, గోపాల్, విజయ్, సందీప్, ఉప్పలి, సురేష్, లింగయ్య, వెంకన్న ఉన్నారు.

## బూరుగడ్డ ఆలయంలో ప్రత్యేక పూజలు

**హుజూర్‌నగర్‌రూరల్ :** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 16వ రోజు మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, గోదాదేవి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సేవాకాలం, ఆరగింపు, మంగళశాసనం తీర్థప్రసాద వినియోగం, అమ్మవారికి పల్లకీసేవ తరదిర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులు కడియం వెంకటరెడ్డి, స్వప్న, మాజీ ధర్మకర్తలు యరగాని రామస్వామి, రాగం లింగయ్య, యరగాని కిరణ్‌కుమార్, కుషల్, నాగరాజు, అర్చకుడు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరాంసాగర్ నీరు అందించాలి

**మోతె :** శ్రీరాంసాగర్ నీటిని దిగువ మండలాల సాగుకు అందించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని శనివారం కోరారు. ఎస్సారెస్పీ నీరు మోతె, నడిగూడెం, మునగాల మండలాలకు అందకుండా నేరుగా విద్యుత్‌శాఖ మంత్రి నియోజకవర్గానికే ఎందుకు పోతున్నాయని ప్రశ్నించారు. కోదాడ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ప్రజా, రైతులు సమస్యలు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## పాస్టర్ యోహానుకు నివాళి

**నడిగూడెం :** పాస్టర్ యోహాను చేసిన సేవలు మరువలేనివని పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ అన్నారు. శనివారం పాస్టర్ ధనికొండ యోహాను మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. అనంతరం యోహాను అంతిమయాత్రను నిర్వహించారు. చార్లెట్ హోం వ్యవస్థాపకుడు జాటోతు డేవిడ్ రాజు, ట్రీనిటీ హైస్కూల్ ప్రిన్స్‌పాల్ డాక్టర్. జాకబ్‌రాజు, కాసాని యేసురత్నం, బిషప్ జాన్ విక్టర్ బాబు, సుందర్‌రావు, ప్రభుదాస్, సామ్యేలు, కరుణాకర్, కిషోర్, క్రైస్తవులు పాల్గొన్నారు.

## దళిత వర్గాలు అభివృద్ధి చెందాలి

**మోతె :** దళిత సామాజిక వర్గాలు విద్య, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మోతె రెవెన్యూ అధికారి మన్సూర్‌అలీ అన్నారు. శనివారం మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలోని దళితవాడలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామలేటి కోటేష్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, గ్రామస్తులు కాంపాటి వెంకన్న, పాడపంగి కిష్టయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, యువకులు పాల్గొన్నారు.

## మాలధారులకు అన్నదానం

**కోదాడరూరల్ :** పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు శనివారం దేవరశెట్టి సైదారామ్ సుమ, నగేష్‌మౌనిక, యలగందుల ఉదయ్ శ్రావణి, వీరబాబు జ్యోతి దంపతులతో పాటు నరేష్, రవి, నాగేశ్వరరావులు అన్నదానం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్ ఉన్నారు.